మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 3 నవంబరు 2024 | పేజీలు 8

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి
- రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు
- ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలునిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా...
# పాగుంట వెంకన్న స్వామి రథోత్సవం

- రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ధరూర్ మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని శ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దేవాలయంలో స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని పూజలు నిర్వహించి. స్వయంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా రథోత్సవం లాగారు రథోత్సవాన్ని ప్రారంభిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ జాతర సందడి మొదలైంది. జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)ప్రారంభమైనాయి. తెలంగాణలో జాతర్ల సందడి మొదలైంది. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రైతులందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో పాడి పంటలతో కళకళాలడాల ని నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను.జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి మాజీ ఎంపిపి విజయ్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు నాయకులు చక్రధర్ రావు ఉరుకుంద, నవీన్ రెడ్డి యుగంధర్ గౌడ్, రాజేష్, చంద్రశేఖర్ రెడ్డి,గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్, అమరేష్, గోపి, శేఖర్ రెడ్డి పవన్ రెడ్డి, గోవిందు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరించాలి : కలెక్టర్

**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వానాకాలం 2024-25 పంట ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమావేశానికి ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు,కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లు, సహకార శాఖ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ లకు ధాన్యం కొనుగోలు పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసేవరకు పకడ్బందీగా పర్యవే క్షిచాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం వేరువేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. గ్రిడ్ - ఏ రకానికి క్వింటాల్ కు 2320 రూ.లు,సాధారణ రకం 2300 మద్దతు ధర కు ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.సన్న రకం ధాన్యం కు ప్రతి క్వింటాల్ కు అదనంగా 500 రూ.లు చెల్లించ నున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలను సాకుగా చేసుకొని రైతులకు నష్ట పరిచే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించడం జరగదన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలు 500 రూపాయలు బొనస్ చెల్లిస్తున్నందున ధాన్యం సేకరించి చే విషయంలో జాగ్రత్త తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డి.అర్.డి. ఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,పౌర సరఫరాల సంస్థ డి.ఎం.విక్రమ్,జిల్లా సహకార అధికారి శంకరా చారి,అడిట్ అధికారి టైటస్ పాల్ ,మార్కెటింగ్ అధికారి బాల మణి పాల్గొన్నారు

# మత్స్యకారుల అభ్యున్నతికై ప్రభుత్వం అహర్నిశలు కృషి

- మక్తల్ పెద్ద చెరువులో 40 వేల చేప పిల్లల విడుదల చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** మత్స్యకారుల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, ఈ సంవత్సరము చేప పిల్లల టెండర్లకై ఎవరూ ముందుకు రాని కారణంగా ఆలస్యం కావడంతోటి 50% చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్న సందర్భంలో మత్స్యకారులు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని వచ్చే సంవత్సరము 100% చేప పిల్లలను సబ్సిడీగా ఇస్తూ మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల చర్యలు చేపడుతుందని అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి మత్స్యకారుల అభ్యున్నతికై ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో గతంలో విడిచి వాటికంటే శనివారం 80 నుండి 100 ఎంఎం చేప పిల్లలను 50 శాతం అనగా 40,000 వేల చేప పిల్లలను జిల్లా మత్సశాఖ అధికారి రహమాన్, జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్, మక్తల్ మత్స్య శాఖ శాఖ సొసైటీ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్, ఎంపీడీవో రమేష్ లతో పాటు డైరెక్టర్లతో కలసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వదలడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం 100% రాయితీపై చేప

మిగతా 2లో

# పేద విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

- చిట్యాల గురుకుల పాఠశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు కృషి చేస్తున్నదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పేర్కొన్నారు. మండలానికి ఒక ఎడ్యుకేషనల్ హబ్ ను ఏర్పాటు చేసి నిరుపేదలందరికీ ఉన్నత విద్యను అందించేందుకు చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. వనపర్తి చిట్యాల గ్రామ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరు ఉత్తమమైన మార్గాలను ఎంచుకొని వాటి దిశగా చదువును కొనసాగించాలని సూచించారు విద్యుతతో పాటు పాటు ప్రతి విద్యార్థికి ఆటలు కూడా ఎంతో అవసరమని నేడు ఆటలలో విద్యార్థులను జాతీయ స్థాయిలో తర్ఫీదు నందించేందుకు, విదేశాలకు పంపేందుకు సైతం తమకు మన హక్కు అన్ని అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేగా తాను, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా శివసేన రెడ్డి గారు ఉన్నారని క్రీడల్లో నైపుణ్యం గల విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని పూర్తిస్థాయిలో ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఉన్నత విద్య క్రీడల పై మాత్రమే దృష్టి సారించాలని మొబైల్ ఫోన్ను కేవలం మాట్లాడేందుకు ఉపయోగించాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన

మిగతా 2లో

## మత్స్యకారుల అభ్యున్నతికై ప్రభుత్వం అహర్నిశలు కృషి

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. మత్స్యకారులకు దళారుల బెడద లేకుండా ధనవంతులు అయ్యేలా ఈ చేప పిల్లల పెంపకం ఎంతగానో వారికి ఉపయోగపడుతుందని అలాగే దానితోపాటు ఫిష్ మార్కెట్లను నిర్మిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం పెంచే విధంగా ఆర్థికంగా లాభపడేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్లతోపాటు జూరాల బ్యాక్ వాటర్ మన నియోజకవర్గ పరిధిలో ఉండడము మనకెంతో అదృష్టం అన్నారు. ఈ ప్రాంతములో మత్స్య సంపద చాలా గొప్పగా ఉన్నదన్న పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా ప్రయత్నించడానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గ్రామీణ ప్రాంతంలో చెరువులో ఎక్కడ నీరు ఉంటే అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఒక మత్స్యకార సభ్యునిగా తనకు ఉన్న బాధ్యతను ఎంతటి ఇబ్బంది అయినప్పటికీ గుర్తుంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మత్స్య సంపదపై చర్చిస్తూ రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా మత్స్య సంపదను ఘనంగా పెంచే విధంగా చర్యలు చేపడుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. అన్ని కుల వృత్తుల వారు అభివృద్ధి చెందే విధంగా మత్స్యకారులు సైతం తమ మత్స్య సంపదను పెంచుకుంటూ ఆర్థికంగా లాభ పడినప్పుడు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి సార్థకత ఉంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ ఉపాధ్యక్షులు నీరటి నరసింహులు, డైరెక్టర్లు కావలి శ్రీహరి, వాకిటి శ్యాంకుమార్, తిరుపతి నరసింహులు, వల్లంపల్లి లక్ష్మణ్, అంజయ్య ఆచారి, చందాపురం చంద్రశేఖర్, కర్నే గోపి, వర్కూర్ ఆంజనేయులు, బుజ్జప్ప, బాలప్ప, మూర్తి, తిరుపతి వెంకటేష్, పృథ్వీరాజ్, ల్యాబ్ మూర్తి, శివరామరాజు, కర్ని నరసింహ, రవికుమార్, నాగరాజు, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలో విధులు నిర్వహించిన పూర్వపు ఉపాధ్యాయులను సన్మానించారు అనంతరం విద్యార్థులతో మమేకమైపోయిన ఎమ్మెల్యే కాసేపు వారితో సెల్ఫీలు దిగుతూ గడిపారు ఈ సందర్భంగా తమకు డైట్ చార్జీలు 1330 రూపాయలకు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మం శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ మండలాల నాయకులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవము

**అలంపూర్ మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 03.11.2024 నాడు, ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి అలంపూర్ చౌరస్తా విద్యుత్ ఏడీఈ కార్యాలయంలో విద్యుత్ వినియోగదా రులకు సంబంధించిన "కన్స్యూమర్స్ డే" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏ డి ఈ చిన్నమగ్బూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అలంపూర్ సబ్-డివిజన్‌కు చెందిన ఏ. ఈ. లు మరియు ఇతర అధికారులు హాజరవుతారు అని తెలిపారు. కావున విద్యుత్ సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని కోరడమైనది.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని మండల రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు ఈ ఎడాది ఖరీఫ్ సీజన్లో ఎక్కువ మొత్తంలో రైతులు వరి పంట వేసుకున్నారు దాదాపు 12 వేల హెక్టార్లలో వరి పంట వేశారు కావున సరైన సమయంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అకాల వర్షాలు వస్తే దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు సిద్ధంగా టార్ఫిన్ లు ఏర్పాటు చేయాలని రైతుల కోరుతున్నారు సన్న రకానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించింది కాబట్టి రైతులు మండలంలో సన్నారకం వరి పంటనే వేసుకున్నారు ఖరీఫ్ సీజన్లో ముందుగా వరి వేసుకున్న రైతులు కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు కావున అధికారులు స్పందించి త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు

## నేటి నుండి శ్రీశైలానికి బస్సు పునఃప్రారంభం

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పేట బస్టాండ్ నుండి నేడు ఉదయం 8:15 నిమిషాలకు పునః ప్రారంభించబోతున్న శ్రీశైలం బస్సు ఏర్పాటు చేసినందుకు స్థానిక డిఎం లావణ్య కి మహబూబ్నగర్ ఆర్ ఎం కి మరియు స్థానిక ఎమ్మెల్యే కి ఎంపీ లకు నారాయణపేట భక్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ బస్సును వ్యాపారాత్మక ధోరణితో కాకుండా ఆధ్యాత్మికపరంగా మరోసారి ప్రారంభించినందుకు దానికోసం ప్రయత్నించిన నారాయణపేట భక్తుల వినతిని అంగీకరించిన ఆర్టీసీ అధికారులకు సంబంధిత నాయకులు అందరికీ మరోసారి ధన్యవాదములు తెలుపుతు రఘువీర్ యాదవ్ మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది %ఽ% బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సంతోషాన్ని వ్యక్తం చేశారు

# వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సహకరించాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లాలోని రైస్ మిల్లర్లు వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగస్వాములై సహకరించాలని,రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఎన్. ఐ.సి సమావేశ మందిరం లో రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించి ధాన్యం కేటాయింపు,బ్యాంక్ గ్యారంటీ గురించి మిల్లర్లకు వివరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ పౌర సరఫరాల శాఖ డి.ఎం.కు సమర్పించాలన్నారు. మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం పాలసీ నిర్ణయించి జి.ఓ 27 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, గతంలో బకాయిలు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలన్నారు.ప్రభుత్వం మిల్లర్ల సంక్షేమం దృష్ట్యా మిల్లింగ్ చార్జీలను సన్న రకం కు 40 శాతం,దొడ్డు రకం కు 30 శాతం పెంచినట్లు తెలిపారు. మిల్లర్లు ప్రభుత్వ ధాన్యం 50 శాతం మిల్లింగ్ చేస్తేనే ప్రైవేట్ ధాన్యం 50 శాతం మిల్లింగ్ చేయుటకు అనుమతి ఇస్తామన్నారు. మిల్లర్లు సి.ఎం.ఆర్ డెలివరీ పూర్తి చేసిన వెంటనే బ్యాంక్ గ్యారంటీ విడుదల చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్,జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.విక్రమ్ పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ ఖాసిం



**మహబూబ్నగర్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నవంబర్ 1న ముబీనా బేగం, నివసము: హబీబ్ నగర్ అనే మహిళా మధ్యాహ్నం అందాజ 2:30 గంటల సమయంలో బస్టాండ్ నుండి ఆటో ఎక్కి తన ఇంటికి రాగా, ఆటో దిగిన తర్వాత ఆటో వెళ్ళిపోయింది. వెంటనే చూసుకోగా తన బ్యాగ్ ఆటో లో మర్చిపోయింది అని గమనించి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వచ్చి ఇన్స్పెక్టర్ అప్పయ్య ను సంప్రదించగా , అప్పయ్య స్పందించి రెండు పోలీస్ బృందాలు ఏర్పరచినారు. పోయినా బ్యాగ్ నూ వెతికి పెట్టాలని చెప్పినారు. పోయినా బ్యాగ్ లో రెండు రియల్ మీ స్మార్ట్ ఫోన్స్ మరియు రెండు బంగారు కమ్మలు, నాలుగు వెండి మెట్టెలు ఉన్నాయని బాధిత మహిళా చెప్పింది . పోగొట్టుకున్న మొబైల్ కీ ఫోన్ చెయ్యగా రింగ్ ఐనాయి, ఆటో నూ వేతుకుచు మరియుసి ఈజిఆర్ సాంకేతికత సహాయము తో ఫోన్లకోసం పోలీస్ బృందాలు ప్రయత్నించు చుండగా, ఆటో డ్రైవర్ నిజాయితీతో పోలీస్ స్టేషన్కు వచ్చి తన ఆటో లో మహిళా మర్చి పోయినా బ్యాగ్ నూ ఆటో డ్రైవర్ ఖాసీం తెచ్చి మానవత్వాన్ని చాటుకున్నాడని ఇన్స్పెక్టర్ అయ్యప్ప తెలిపారు. పోయిన బ్యాగ్ దొరుకగా ముబిన బేగం వస్తువులు చుసుకోగా బ్యాగు లో వస్తువులు అన్నీ భద్రంగా ఉన్నాయి, ఈ విషయములో బాధిత మహిళా పోలీస్ లకు మరియు ఆటో డ్రైవర్ ఖాసిం కు పోయిన బ్యాగ్ వెతికి పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మయూర వాహనంపై ఊరేగిన శ్రీ కురుమూర్తి రాయుడు



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్,** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు మయూర వాహనంపై ఊరేగారు.రంగు రంగు పూలతో అలంకరించిన పల్లకిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడి ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ప్రధానాలయం నుంచి అల్లిపూర్ కు చెందిన దాసులు స్వామివారి పల్లకిని ఒంటి మెట్టు వరకు స్వామి వారు మయూర వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.మయూర వాహనంపై ఊరేగిన స్వామి వారిని కనులారా వీక్షించి భక్తులు పునీతులయ్యారు.ఈ వాహన సేవలో దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచిన ప్రభుత్వం

### - ముఖ్యమంత్రికి ధన్యవాదాలు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ. ఎన్ఎస్‌యుఐనేతలు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు అందించేందుకు డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలను పెంచడం సంతోషించదగ్గ విషయమని అందుకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు ఎన్ఎస్యుఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ పెంపుదల వల్ల రాష్ట్రంలో 7,65705 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రయోజనం చేకూరాలని ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వసతి గృహ విద్యార్థులు ఉందని కష్టాలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన తెలకపల్లి మండల స్వేరోస్ అధ్యక్షులు మిద్దె ధర్మరాజు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ విగ్రహం దగ్గర నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ ఆధ్వర్యంలో తెలకపల్లి స్వేరోస్ మండల కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జాయింట్ సెక్రెటరీ మబ్బు రాము మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి అనుగుణంగా స్వేరోస్ సంస్థ ముందుకెళ్తుందని తెలియజేశారు,ప్రతి ఒక్కరూ ప్రజల పక్షాన సేవాభావం కలిగి ఉండాలని కోరారు. స్వేరోస్ తెలకపల్లి మండల అధ్యక్షులుగా మిద్దె ధర్మరాజు, ఉపాధ్యక్షులుగా గుగ్గిళ్ళ రాజేష్,ప్రధాన కార్యదర్శిగా బొల్లె జగన్, జాయింట్ సెక్రటరీగా కే రామస్వామి, జి విష్ణు, కోశాధికారిగా బి శివ, ప్రతినిధిగా ఏ రాజశేఖర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా నాయకులు సంపత్ కుమార్, రెడ్డపాకుల మహేష్,శివరాం, లాలూ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి : తాసిల్దార్ జాకిర్ అలీ



**తెల్కపల్లి మేజర్ న్యూస్ :** ఓటు వజ్రాయుధమని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, తాసిల్దార్ జాకిర్ అలీ, సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సి ఎల్ ఆర్ విద్యాసంస్థలో ఓటు హక్కు నమోదు పోస్టల్ రాను ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2025 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండుతున్న వాళ్లు కూడా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలో ఓటు హక్కు నమోదుపై రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రామస్వామి, శ్రీనివాసులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సందీప్ కుమార్,ఎం జె పి ప్రిన్సిపల్ రష్మీ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన నాగర్ కర్నూల్ క్రీడాకారులు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ కోయిలకొండ లో జరిగిన అండర్ 14 ఖో ఖో టోర్నమెంట్లో నాగర్కర్నూల్ బాలికలు ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా అండర్ 17 బాలికలు వనపర్తి జిల్లా %గ్రాను% పెబ్బేర్ లో జరిగిన కబడ్డీ పోటీల్లో నాగర్కర్నూల్ క్రీడాకారులు ప్రతిభ కనపరిచి ఉమ్మడి జిల్లాలోనే ద్వితీయ స్థానము సాధించారు. మన జిల్లా నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్కు బాలికలు శిరీష, వైష్ణవి, వసంత, నందిని బాలురు దామోదర్ రేపు మహబూబ్నగర్ జిల్లా రాచాల జరిగే రాష్ట్రస్థాయి అండర్స్ 17 ఇయర్స్ బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. వీరిని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు , జిల్లా %గా+ఖీ% సెక్రటరీ పాండు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించినారు.

## శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుందాం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** బాదేపల్లి జడ్పీ హైస్కూల్ 1925లో ప్రారంభమై వచ్చే ఏడాది వంద సంవత్సరాలు చేరుకుంటున్న సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. శనివారం హైస్కూల్లో జరిగిన శతాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. హై స్కూల్ చరిత్రలోనే నిలిచిపోయేట్లుగా ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలని పలువురు పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈనెల 24 ఆదివారం రోజున మరోసారి సమావేశమై శతాబ్ది ఉత్సవాల కార్యాచరణ నిర్ణయిం చాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశానికి హైస్కూల్ ప్రధానోపాధ్యా యురాలు చంద్రకళ హాజరై శతాబ్ది ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు మీ వంతు సహకారం అందించాలని పూర్వ విద్యార్థులను కోరారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ ఇబ్రహీం, వెంకటరమణా చార్యులు, వి. కృష్ణ, కాల్వరాంరెడ్డి, ఈ. జగదీశ్వర్, డాక్టర్ రాఘవేందర్, జహంగీర్ భాష, రంగ భాను, గోపాల్, గిద్దరాజు ,పెద్ద వెంకటేష్, శంకర్ ,తెలుగు సత్తయ్య, వెంకటేష్ శ్రీహరి, సత్యం ,12వ వార్డ్ కౌన్సిలర్ సామ రఘురాం గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా"మహబూబ్ సుభని దర్గా"గ్యార్మీ పండగ

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ ముస్లిం మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల'మహబూబ్ సుభని దర్గా'గ్యార్వి షరీఫ్ దావత్,ఘనంగా జరిగింది,ఈ గ్యార్మికి,షబ్బీర్ అలీ,మాడెమోని నరసింహులు, బంగ్లా రవీందర్ రెడ్డి,ఎస్సై విక్రమ్,గోపాల్ గౌడ్,మెండే లక్ష్మయ్య, మునీర్, మైనుద్దీన్, మెండే అంజయ్య, మెండే శ్రీను, సల్లావుద్దీన్, బంక శ్రీనివాసులు, తాహేర్, మండలంలోని ప్రముఖ నాయకులు,నవాబుపేట్ గ్రామ పెద్దలు,యువకులు హాజరై మహబూబ్ సుభాని ఆశీర్వాదం తీసుకున్నారు

## ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనన సర్వేకు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు అనుబంధాల సంఘాల నేతలు భాగస్వాములు కావాలని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు శనివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కులాల సర్వేపై కుల గణన ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కులాల సర్వేపై చేస్తున్న సమగ్రమైన సర్వేకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు కూడా భాగ్యస్వాములు కావాలని అన్నారు.కాంగ్రెస్ నేత పెద్దలు రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలోనే కుల గణనపై స్పష్టమైన ప్రకటన చేశారని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పునగరంలో ప్రజలందరూ సహకరించి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అప్పుడే మనం అనుకున్న సామాజిక న్యాయం ప్రతి ఒక్కరికి దక్కుతుందని అన్నారు.ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు కుల గణన పైన సందేహాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ మరియు నాయకులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తారని,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు విభాగాల చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యా ఉద్యోగాల్లో బీసీలకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### - బీసీ జాగృతి సేన రాష్ట అధ్యక్షులు కృష్ణ యాదవ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** విద్యా ఉద్యోగాల్లో బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. శనివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అధితిగా పాల్గొని ప్రసంగించారు. దేశం లో రెండు శాతానికి మించి పేదలు లేని అగ్రకులాలకు కేంద్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధంగా బీసీల హక్కులను కాల రాయాడమేనని విమర్శించారు. సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఏడవ గ్యారెంటీ సామాజిక న్యాయమని ప్రగల్బాలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం నామినేటెడ్ పోస్టులతో పాటు గ్రూప్ వన్ ఉద్యోగాలలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగులను దగా చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు నష్టం చేసే జీవో 29 రద్దు చేయాలని కోరిన నిరుద్యోగులపై లాఠీ ఝు పించడం దుర్మార్గమన్నారు. ఈనెల 6 నుండి ప్రారంభించబోయే సమగ్ర కుటుంబ సర్వేలో అన్ని కులాల జనాభా లెక్కలను డిసెంబర్ మొదటి వారం నాటికి బహిరంగం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో,రాజకీయ,విద్య, ఉద్యోగ, ఉపాధి, పాలన రంగాలలో జనాభా దామాషా నిష్పత్తిన బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేన నాయకులు వీరేష్ రజక, గౌ డుగు నరసింహులు, గోపాల్, సురభి విజయ్ కుమార్, గండిడు వెంకటేష్, నరసింహులు, శ్రీనివాస్ యాదవ్, ఎడ్ల కురుమయ్య, లింగంపేట్ శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బీమ్ రాజ్, రామస్వామి, మల్లెబోయినపల్లి గోపాల్, కావలి రాములు, శ్యామ్, మక్తల్ సునీల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## పొరపాట్లకు తావు లేకుండా సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయాలి

### : ఎంపీడీవో ఆంజనేయులు



**లింగాల, మేజర్ న్యూస్:** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ, కుల ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పూర్తిచేయాలని ఎంపీడీవో ఆంజనేయులు సూచించారు. శనివారం లింగాలలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే నిర్వాహణపై ఉపాధ్యాయులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి మొదలుపెట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ వివరాలను పొందుపరచాలని అన్నారు. సర్వే ప్రారంభానికి ముందు గ్రామస్తులందరికీ సమాచారం చేరే విధంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి స్టిక్కర్లు అంటించాలని కోరారు. సర్వేలో సేకరించిన వివరాల నివేదికను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు. ప్రతి కుటుంబ వివరాలను కోడ్ సంఖ్యలు రాయల్సి ఉంటుందని అందుకు ప్రతి సమాచారం కోడ్ ను జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాలు మాత్రమే నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్ ,ఎంపీఓ చంద్రశేఖర్, ఎంఈఓ బషీర్ అహ్మద్ వివిధ శాఖల అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ విడుదల చేయాలని ఎమ్మెల్యేకు విన్నతి




**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి టీజర్ సిమెంట్ స్కాలర్షిప్ 6350 కోట్ల పైచిలుకు బకాయిలను విడుదల చేయాలని స్థానిక శాసనసభ్యులు డా" వాకిటి శ్రీహరికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి.డి.యస్.యు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఉన్న ఉన్నతమైనటు వంటి విద్యను అయితే వీరికి స్కాలర్షిప్ చాలామంది విద్యార్థులు ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ మీద వారి యొక్క చదువును కొనసాగిస్తున్నారు. పై చదువులకోసం వెళ్లాలంటే తప్పకుండ ప్రస్తుతం చదువుతున్నా చదువు యొక్క పట్టా సర్టిఫికెట్స్ కావాలి అయితే ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ రాకపోవడం వల్ల కాలేజ్ యాజమాన్యాలు ఎంత ఫీజు ఉంటే అంత కట్టి పట్టా సర్టిఫికెట్స్ తీసుకుపోవాలని అంటున్నారు ఫీజులు కట్టాలేని పేద విద్యార్థులు పై చదవులు చదవాలనే కసి ఉన్న ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల రియంబర్స్ మెంట్ రాకపోవడం వల్ల వారియొక్క చదువును మధ్యలో నే నిలిపివేస్తున్నారు కాబట్టి విద్యార్థులకు విడుదల చేయాల్సిన 6350 కోట్ల బకాయిలను విడుదల చేయాలని అన్నారు లేని యెడల త్వరలో జరిగే అసంబ్లీ సమావేశాల్లో అసంబ్లీ నీ ముట్టడిస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమం లో పి.డి.యస్.యు జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య, జిల్లా నాయకులు అజయ్, నాయకులు గణేష్, రవి గోపి, కాలేజ్ విద్యార్థుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఉద్యమిద్దాం

### - ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్



**పాలమూరు మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలపై ఉద్యమించాలని టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సీ.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆ సంఘం జమిస్తాపూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల ఐదున హైదరాబాదులో జరిగే ఆటో కార్మికుల మహాధర్నా పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికులను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి 12 వేల రూపాయలు, సంక్షేమ బోర్డు, ఇన్సూరెన్స్ సౌకర్యం, కల్పించాలని కోరారు. కారిక్రమం లో ఆ సంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కిషన్, విజయ్ కుమార్, నాయకులు మురళి గౌడ్, రాఘవేందర్, తిరుపతయ్య,ఆంజనేయులుమహేష్, సుధాకర్, శ్రీను, నాగార్జున గౌడ్, రమేష్, తిరుపతయ్య పాల్గొన్నారు.

## నేడు స్వరూప్ పాలీ క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరం

### -ప్రతి నెల మొదటి వారంలో షుగర్ టెస్టులు ఉచితం

### - జనరల్ ఫిజీషియన్ డాక్టర్ స్వరూప్



**పాలమూరు మేజర్ న్యూస్ :** నేడు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని స్వరూప్ పాలీ క్లినిక్‌లో మలక్పేట యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని స్వరూప్ పాలీ క్లినిక్ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ పి స్వరూప్, విజయ్ ఫార్మసీ ప్రొప్రైటర్ ఫార్మసిస్ట్ విజయ వర్ధన్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ క్లినిక్ లో ప్రతి నెల మొదటి అదివారంలో షుగర్ పేషెంట్లకు షుగర్ టెస్టులు ఓపి సేవలు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. నేడు జరిగే ఉచిత వైద్య శిబిరంలో ( గుండె సంబంధిత ఈసిజి, 2 డి ఇకో ), (ఆరిస్టా వారు షుగర్ టెస్టు) షుగర్ పేషెంట్లకు షుగర్ పరీక్షలు, ఓపి సేవలు ఉచితంగా అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం మూడు గంటల వరకు కొనసాగే వైద్య శిబిరాన్ని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన ప్రజలు వినియోగించుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. తమ ఆసుపత్రిలో బీపీ షుగర్ థైరాయిడ్ హస్తమా దగ్గు ఫిట్స్ గుండె జబ్బులు రక్తహీనత హార్ట్ స్ట్రోక్ గ్యాస్ ట్రబుల్ రుమటాయిడ్స్ ఆర్థరైటిస్ డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తో పాటు అన్ని రకాల విష జ్వరాలకు, టీబీ సంబంధిత వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.వివరాలకు 6302268787 నెంబర్ ని సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## గంగమ్మ తల్లి దేవాలయానికి 2 లక్షల విరాళం

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలం చిన్నదగడ గ్రామంలో పాము కాటు కార్యక్రమం అదేవిధంగా గ్రామ దేవత గంగమ్మ తల్లిని దర్శించుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలపై అదేవిదంగా పాడిపశువులపై అమ్మవారు దీవెనలు ఎల్లవావేల వుంటాయని అన్నారు, అదేవిధంగా అమ్మవారి గుడి అభివృద్ధి కోసం 2 లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చిన్నం బావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, టిఏ శ్రీను ,చింతల శ్రీను ,శంకర్ , బాలకృష్ణ నాయుడు , కుమ్మరి వెంకటస్వామి ,ములకలపల్లి వెంకటస్వామి , కిషన్ రావు ,గంగ రాముడు, కే నారాయణ , కొమ్మ వెంకటస్వామి,చింతల వెంకటస్వామి, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలి : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారంజిల్లా కేంద్రంలో అంజన గార్డెన్ ఫంక్షన్ హాల్లో డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రశాంత్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం చేపడుతున్న సర్వేకు కార్యకర్తలు సహకరించి అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సదా శివ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ మెంబర్స్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు ,మేధావులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : షి టీమ్ పోలీసులు




**మాగనూరు మేజర్ న్యూస్ :** జిల్లాఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య తెలిపారు. ఈ రోజు ఉదయం మాగనూరు లోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, అమ్మాయిల వేధింపులకు గురైతే ఏం చేయాలి, బాల్య వివాహాలు, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసులకు సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలనిలి ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. అలాగే విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని సెల్ఫోన్లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డిపి లను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని కావున అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ టీం ప్రమీల, దేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది. రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి ధన్వాడ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి చిట్టెం మాధవ రెడ్డి ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరి మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నీరటి రామచంద్రయ్య , జట్రం లక్ష్మయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెంచే రఘువీర్ , కెంచే నరేందర్, రహిమాన్ ఖాన్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, గాజుల శివకుమార్, చీరాల సుధాకర్ రెడ్డి,ఆనంద్ గౌడ్, పి గోపిక్రిష్ణ, షాకిర్ ,నీరటి ఆశోక్ ముదిరాజ్, టప్ప భాస్కర్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు బూతు స్థాయి కాంగ్రెస్ నాయకులు రైతులు అఖిలపక్ష నాయకులు పాల్గొనడం జరిగింది.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరికలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్ లో శనివారం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గణేష్, వడ్డె రాములు, కే భీమేష్, అంజి, అదేవిధంగా నారాయణపేట టౌన్ కు చెందిన సతీష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పార్టీలో చేరడం జరిగింది. వారికి పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతు సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఈ ప్రాంతంలో పేదల పక్షాన ఉంటూ నిరంతరం పోరాటం చేస్తుందన్నరు . నారాయణపేట జిల్లాలో పేదలకు కూడు,గూడు, విద్య, వైద్యం, అందుబాటులో ఉండాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించింది. జిల్లా జలసాధన ఉద్యమంలో ముందుండి పోరాటాన్ని కొనసాగించింది. ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, పార్టీ జిల్లా నాయకులు యాదగిరి, జయలక్ష్మి బోయిన్పల్లి రాము, పార్టీ మండల కార్యదర్శి, బి నరసింహ, పార్టీ డివిజన్ నాయకులు, ప్రశాంత్, బాలకృష్ణ, రాములు, నారాయణ, టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ, అప్పిరెడ్డిపల్లి పార్టీ గ్రామ కార్యదర్శి సాయిలు, అశోక్, వర్ధన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు ప్రేయర్ మైక్ సెట్ వితరణ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలకు గ్రామ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు విలువ గల ప్రేయర్ మైక్ సెట్ ను శనివారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ క్రమం తప్పకుండా పాఠాలకు హాజరై ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధతో విద్యను అభ్యసించి సామర్థ్యాలు పెంచుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. పాఠశాలకు తమ వంతుగా సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని, తాము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులమని అసోసియేషన్ సభ్యులు గుర్తుకు తెచ్చుకున్నారు. అడిగిన వెంటనే పిల్లల కోసం సౌండ్ సిస్టం మైక్ ను పాఠశాలకు అందజేయడంతో ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందంచే క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ,సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ ప్రెస్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**నారాయణపేట మేజర్‌న్యూస్:** అమరవీరులవారోత్సవాలు,దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 3న పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పి కార్యాలయం ఒక ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మ్యాచ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ లో ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు తప్పకుండా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ , పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొనడం జరుగుతుందనీ తెలిపారు. అందరూ పాల్గొని మ్యాచ్ ను విజయవంతం చేయాలని కోరారు.

## వృద్ధులకు ధీమా కల్పించిన మోడీ : నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** డెబ్బై ఏళ్లు దాటిన ప్రతి వృద్ధులకు ఆరోగ్య యోజన కల్పించడం ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనీ నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్కసారి ఆస్పత్రి పాలైతే కూడబెట్టకున్న ఆస్తులు కరిగిపోయే పరిస్థితి ఉందన్నారు. దానిని గుర్తించి ప్రధాని నరేంద్ర మోడీ 70 ఏళ్లు నిండిన ప్రతి వృద్ధులకు ఎలాంటి షరతులు లేకుండా 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్యం అందించేందుకు పి ఎం జన ఆరోగ్య యోజన పథకం ప్రారంభించారని అన్నారు. ఈ పథకం కింద అన్ని రకాల వ్యాధులకు 30 వేల ఆస్పత్రుల్లో వైద్యం లభిస్తుందని తెలిపారు. ఈ వైద్యం పొందేందుకు 70 ఏళ్లు నిండిన వృద్ధు లందరూ అర్హులేనని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 11 నుంచి 14 వరకు జోనల్ స్థాయి క్రీడలు



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరధిలోని సంగంబండ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో అక్టోబర్ 24 నుండి వారం రోజులపాటు విద్యార్థులకు వివిధ క్రీడలలో విశ్రాంత పీఈటి బి.గోపాలం ద్వారా మెరుగైన శిక్షణ ఇచ్చి ఈ నెల 11 నుండి 14 వరకు జడ్చర్లలో జరుగు సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలల జోనల్ స్థాయి క్రీడలకు సంగబండ బాలికల గురుకుల పాఠశాల నుండి ఖో ఖో,కబడ్డీ ,వాలీబాల్, హ్యాండ్ బాల్, బాల్ బ్యాట్మెంటన్, టెన్ని కైట్, అథ్లెటిక్స్ ,క్యారమ్స్ ,చెస్ మొదలగు క్రీడలలో విశ్రాంత పిఈటి బి గోపాలం ద్వారా మెరుగైన శిక్షణ పొంది ,జోనల్ స్థాయి బాలికల క్రీడలకు 116 మందిని ఎంపిక చేసినట్లు, ఈ శిక్షణ ఈ నెల 10 వరకు జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, కోచ్ విశ్రాంత పీఈటి బి.గోపాలం శనివారము విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రిన్సిపాల్ చంద్రకళ ,కోచ్ బి.గోపాలం ,పి ఈ టి లు శ్రీలత ,వేదవతి, ఉపాధ్యాయులు దబెరా మాక్సిన్ ,కౌసల్య, నవనీత, ప్రియాంక ,నందిని ,శారద,లక్ష్మీ, శ్రీలత, తిరుపతమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ఆంజనేయ స్వామి జాతర మహోత్సవం





**దామర్ గిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గట్రెడ్డి పల్లి గ్రామంలో శనివారం రోజు ఉదయం శ్రీ ఆంజనేయం స్వామి జాతర మహోత్సవం సందర్భంగా డప్పుల మోతతో,బాజా భజంత్రీలతో,మేళా తాళాలతో ,మంగళ హారతులతో,భక్తి ప్రపత్తులతో స్వామి వారిని పురవీధుల్లో ఊరేగింపుగా అత్యంత వైభవంగా ఊరేగించారు. అనంతరం ఊరి చివరన ఉన్న బావిలో నుండి పవిత్ర జలాలను (జల్డి బిందె)ఆలయ అర్చకులు కృష్ణ మూర్తి అయ్య గారి ఆధ్వర్యంలో తీసుకొని వచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పిండి వంటలు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అలాగే భక్తులు స్వామి వారికి మొక్కుబడిగా కోడె దూడలను వదిలి,అన్న ప్రసాదం స్వీకరించారు. ప్రతి ఏడాది దీపావళి తరువాత ఈ యొక్క జాతర మహోత్సవం జరుపుకుంటామని,ఇట్టి జాతర మహోత్సవానికీ సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ పెద్దలు ధన్యవాదాలు తెలియజేశారు.

# జోగులాంబ దర్శనానికి పోటెత్తిన భక్తులు

**- మొదటిరోజు కార్తిక దీపాలను వెలిగించిన భక్తులు - భక్తులతో కిటకిటలాడిన తుంగభద్ర నది**





**అలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠముగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో కార్తీకమాసాలు ప్రారంభం కావడంతో మొదటి రోజు అమ్మవారి స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడారు . కార్తీక మాసాలలో ఉదయం తెల్లవారుజామున కార్తిక దామోదర అనే నామంతో స్మరణం చేసుకుంటూ భక్తులు ఉదయం తెల్లవారుజామునే జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో పూజలు చేయడానికి వేలాదిగా తరలివచ్చారు . ముందుగా తుంగభద్రా నదిలో కార్తీక స్నానాలు ఆచరించి నదిలో కార్తీక దీపాలను వెలిగించి పూజలు చేశారు . ప్రత్యేకంగా మహిళలు తుంగభద్రా నదిలో పుణ్యస్నానం ఆచరించి తాము అనుకున్న కోరికలు నెరవేర్చాలని తుంగభద్ర నదికి మొక్కులను తీర్చుకున్నారు. కార్తీకమాసం ఆధ్యాత్మికంగా దివ్యమైనది. ఈ మాసం స్నానానికి విశిష్టమైనది. ఇది దామోదర మాసం. కనుక 'కార్తిక దామోదర'అనే నామంతో స్మరణ చేయాలి. సూర్యోదయానికి ముందుగా ఆకాశదీపం పెట్టే సంప్రదాయం ఉంది. హృదయాకాశంలో వెలిగే జ్యోతికి ప్రతీకగా ఈ ఆకాశదీపం ద్యోతకమవుతుంది. దీనిని దేవాలయంలోనే కాక ఇంటిలోనూ వెలిగించవచ్చు. ఈ మాసం దీపారాధనకి విశిష్టమైనది.

●ఏక భక్తం (ఒంటిపూట భోజనం) ఈ మాసంలో చేయాలి. ప్రతిరోజూ ప్రదోష కాలంలో శివాలయానికి వెళ్లి శివదర్శనం చేయడం శ్రేష్ఠం. శివాలయంలో, విష్ణ్వాలయంలో దీపాన్ని వెలిగించడం మంచిది. ఇంట్లో కూకా ప్రతిరోజూ సంధ్యాదీపం వెలిగించాలి. కార్తికమాసమంతా కార్తిక పురాణం రోజుకో అధ్యాయం పారాయణం చేయడం శుభకరం. శివుడు 'ఆశుతోషుడు' వెంటనే సంతోషించే స్వామి. అభిషేక ప్రియః శివః అన్నారు .కనుక ఈ మాసంలో శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి, సకల శుభాలను ప్రసాదిస్తుంది. కార్తికమాసం బృందావన యాత్ర, బృందావన పూజ విశిష్టం. బృందావనంలో శ్రీకృష్ణుని ఈ కార్తిక మాసాన ఆరాధించితే బహుశ్రేష్ఠం. దానికి ప్రత్యామ్నాయంగా ఇంట్లో తులసి కోటను ఆరాధించే విధానాన్ని ఏర్పరచారు. నెలరోజులూ తులసి సన్నిధిలో దీపాన్ని వెలిగించి, విష్ణు పూజ చేయడం మంచిది.

●పాడ్యమి నాడు – గోవర్ధన పూజ చేయాలి. బృందావనం వెళ్లి గోవర్ధన పూజ చేయలేని వారు ఇంట్లో ఆవుపేడను ముద్దగా పెట్టి గోవర్ధన గిరిగా భావించి పూజించాలి. కార్తిక బహుళ ద్వాదశిని గోవత్స ద్వాదశి అంటారు. ఈ రోజున గోపూజ చేసిన వారు అనంతకోటి పుణ్యమును సంపాదించుకుంటారు. కార్తిక బహుళ త్రయోదశి మొదలు అమావాస్య వరకు గల మూడు రోజులు గోపూజ చేస్తే ఇహమందు ఐశ్వర్యమును అనుభవించి అంత్యమున విష్ణు సాన్నిధ్యమును పొందుతారు. కార్తిక శుద్ధ అష్టమి నాడు గోపూజ చేసిన వారు సమస్త వ్రతములు చేసిన ఫలమును పొందుతారు.

**ఉసిరి చెట్టు కింద వన భోజనాలు చేస్తే ఆరోగ్య సమస్యలు ఉండవు :**

ఉసిరి చెట్టునే ధాత్రీ వృక్షం, ఆమలక వృక్షం అని కూడా అంటారు. అందుకే ఈ వనభోజనానికి ధాత్రి భోజనం అని పేరు కూడా ఉంది. ధాత్రీ వృక్షాల నీడన ఇతర వృక్షాల నడుమన అరటి ఆకుల్లో కానీ, పనస ఆకుల్లో కానీ భుజిస్తే అశ్వమేధ యాగ ఫలం సిద్ధిస్తుందని పురాణాల వచనం.సూత మహర్షి మునులందరితో కూడి నైమిశారణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు క్రింద వనభోజనాలను చేసినట్లు కార్తీక పురాణంలో వర్ణించబడినది. శ్రీకృష్ణ భగవానుడు తన సోదరుడు బలరాముడి తోను%%% తోటి గోప బాలకులతో కలసి ఉసిరి మొదలైన మహా వృక్షాల నీడన యమునా నదీ తీరాన, బృందావనంలో అత్యంత ఆనందంగా వనభోజనాలను చేసాడని భాగవతంలో వర్ణించబడినది. కార్తికమాసంలో వనభోజనాలకు ఉసిరి చెట్టుకు మధ్య కూడా ధర్మ సంబంధమైన, ఆరోగ్య సంబంధమైన కారణాలు ఉన్నాయి. పెద్దలు చెబుతున్న ప్రకారం కార్తీక మాసంలో వనభోజనాలు తప్పనిసరిగా చేయాలి, అదీ కూడా ఉసిరి వనంలో లేదా చెట్టు కింద వన భోజనం చేయాలి. ఉసిరి చెట్టు, మారెడు చెట్టు రెండూ ఉన్న చోట వనభోజనాలుచేస్తే మరీ మంచిది%%% పుణ్యప్రదం ఇంకా ఆరోగ్యం కూడా వనంలో భోజనం చేయడం వలన ఆయా వృక్షాల మీదుగా వచ్చే గాలులు, ముఖ్యంగా ఉసిరిక వృక్షం నుంచి వచ్చే గాలి శరీరారోగ్యానికి ఎంతో ఉపయుక్తమని ఆయుర్వేద వైద్య విధానంలో చెప్పడం జరిగింది. ఉసిరిచెట్టు క్రింద శ్రీమహావిష్ణువును ఉసిరికాయలతో దీపారాధన చేసేవారిని చూడటానికి యమునికి కూడ శక్తి చాలదట. ఉసిరి చెట్టుమీద ఈ కార్తీక మాసంలో నారాయణుడుంటాడనీ అందుకనే ఆ చెట్టుని ధాత్రీ నారాయణుడుగా భావించి పూజ చెయ్యాలనీ శాస్త్రాల్లో చెప్పారు.

**ఆలయాలకు పోటెత్తిన భక్తులు :** తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక ఐదవ శక్తిపీఠంగా దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి వారు అలంపూర్ పుణ్యక్షేత్రంలో విరాజిల్లుతూ భక్తుల యొక్క పూజలు అందుకుంటూ భక్తులు అనుకున్న కోరికలను నెరవేర్చుకున్న జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో శనివారం రోజు కార్తీక మాసం మొదటిరోజు పూజలు ప్రారంభం కావడంతో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు ఉదయం తెల్లవారుజామునే తరలివచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాలంతా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. శక్తిపీఠాలలో మరియు శివాలయాలలో కార్తీక దీపాలు వెలిగిస్తే ఎంతో పుణ్యాపొలం వస్తుందని భక్తులు వేలాదిగా తరలివచ్చి బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాల ముందు కార్తీక దీపాలను వెలిగించి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసాలలో ప్రత్యేకంగా మహిళలు తాము అనుకున్న కోరికలు నెరవేర్చాలని బుడసంకల్పంతో ఉదయాన్నే తల స్నానం చేసి తుంగభద్రా నదికి కార్తీకదీపం వెలిగించి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది.

**గంటల తరబడి భక్తుల నిరీక్షణ :** కార్తిక మాసం మొదటి రోజు ప్రారంభం కావడంతో ఒకేసారి వేలాది మంది భక్తులు వివిధ దూర ప్రాంతాల నుంచి జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో తమ మొక్కలను తీర్చుకోవడానికి రాధా గంటల తరబడి నిలబడి అమ్మవారిని స్వామివారిని పూజించుకుని అనుకున్న కోరికలు భక్తులు నెరవేర్చుకున్నారు. కార్తీక మాసం మొదటి రోజు శనివారం కావడంతో ఎంతో పవిత్రమైన దినంగా భావించిన మహిళలు ముందుగానే అమ్మవారికి స్వామివారికి సమర్పించుకోవాలని అనుకున్న మొక్కులను తీర్చుకోవడానికి వేలాదిగా తరలివచ్చారు. కార్తీక మాసం మొదటి రోజు కావడంతో ఈరోజే అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవాలని దృఢ సంకల్పంతో మహిళలు పెద్ద ఎత్తున ఒకేసారి తల్లి రావడంతో ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అమ్మవారి స్వామివారి ఆలయాలలో భక్తులు దర్శనం చేసుకునే విధంగా చాలా కష్టపడవలసి వచ్చింది. ఒకేసారి మొదటి రోజు ఎంత మంది భక్తులు వస్తారని ఆలయ అధికారులు కూడా ఊహించలేదని అధికారులు చెప్పుకొస్తున్నారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం ముందు జోగులాంబ అమ్మవారి ఆలయాల ముందు మహిళలు కార్తీక దీపాలను వెలిగించడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లను చేశారు. తుంగభద్రా నదిలో భక్తులు మహిళలు స్నానమాచరించడానికి ఆలయ అధికారులు పుష్కర ఘాటు నందు ప్రత్యేక షవర్లను ఏర్పాటు చేసి నది ప్రాంతంలో గజయూతగలను ఏర్పాటు చేశారు.

## బీసీ గర్జన సభను విజయవంతం చేయండి -పియులో బీసీ గర్జన పోస్టర్ విడుదల



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలో బీసీ గర్జన పోస్టర్ ను శనివారం బీసీ సంఘ నాయకులు, సంజీవ్ ముదిరాజ్ ఆవిష్కరణ చేశారు. నవంబర్ 5న పాలమూరు పట్టణంలోని క్రోన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బీసీ గర్జన మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్, బెక్కం జనార్ధన్, బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య, గాలన్న, డాక్టర్ అంకం భాస్కర్, డాక్టర్ రాఘవేందర్ గౌడ్ , పాలమూరు విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ అధ్యక్షులు జమాల్పూర్ రామ్మోహన్ జి, రవీందర్ గౌడ్, సూపర్ గేమ్స్ జానకి రాములు, వెంకటేష్, అయ్యప్ప, అరుణ్ కుమార్, పాల్గొన్నారు. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, పాలమూరు విశ్వవిద్యాలయం విద్యార్థిని ,విద్యార్థులు బీసీ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు. బీసీ కుల గణన కార్యక్రమం బీసీల యొక్క బాగోవుల గురించి బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ, ప్రతి బీసీ హాలో బీసీ చలో పాలమూరు బీసీ గర్జన కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న ప్రతి బీసీ పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోనెల శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీ అన్ని కులాలు ఏకం కావాలని వారు తెలియజేశారు. బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ ,ఏ ఉద్యమమైన పాలమూరు నుంచి ఢిల్లీ వరకు ఆ సమస్యలపై పోరాటం చేసే సమయం ఆసన్నమైందని వారు తెలియజేశారు .

## నేడు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ గో క్రీడా బాలికల జట్టుకు ఎంపికలు

**మహబూబ్ నగర్ క్రీడలు మేజర్ న్యూస్ :** ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ గోలో పాల్గొనుటకు నేడు జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాల రాష్ట్రస్థాయి జూనియర్ సబ్ జూనియర్ బాలబాలికల జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గో సంఘం ప్రధాన కార్యదర్శి గులాం ఆఫ్రోజ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నైపుణ్యా గల విద్యార్థులు క్రీడాకారులు ఈ రోజు ఉదయం 10 గంటలకు లిటిల్ స్కాలర్ పాఠశాలలో నివేదించాలని కోరారు. వివరాలకు 9885242848 నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. జాతీయస్థాయి పోటీలో నివేదించాలని తెలిపారు.

## డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని రెండవ వార్డు సమీపంలో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆంజనేయులు, గోపాల్ రెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ నగర్ (గొల్లగేరి)కు సమీపంలో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ వల్ల కాలనీవాసులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నావని విచారం వ్యక్తం చేశారు. కాలనీకి దగ్గర్లో ఉన్న ఓ బావి దగ్గర మున్సిపాలిటీ కి సంబంధించిన చెత్త వాహనములో చెత్తా చెదారం తెచ్చి రోడ్డు పక్కన వెయ్యడం వేసి నిప్పు అంటించడం ద్వారా పొగలతో కాలనీ అంతా నిండుకొని దుర్వాసన వెదజల్లుతుందని వారు ఆందోళన చెందారు. ఆ పొగ వల్ల చిన్న పిల్లలకు ఊపిరాడకపోవడం, అనారోగ్య సమస్యల కు గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. కాలానికి దగ్గరలో ఉన్న డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కమిషనర్ కు, పురపాలక స్పెషల్ ఆఫీసర్ కు వినతిపత్రం సమర్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమన్న, బుచ్చన్న, వెంకట్ రాములు, నరసింహారెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రణాళిక అధికారిగా యోగానంద్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కొత్తగా జిల్లా ప్రణాళిక అధికారిగా హైదరాబాద్ నుండి బదిలీపై వచ్చి శుక్రవారం బాధ్యతలు చేపట్టిన యోగానంద్ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో పాలుపం చుకుని విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహణ : ఎంపీడీవో శ్రీనివాసులు



**తెలకపల్లి మేజర్న్యూస్:** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న నవంబరు 6 నుంచి 27 వరకు చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులసర్వేపై తెలకపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కమిటీ హాల్ లో సమావేశం  ఎంపీడీవో శ్రీనివాసులుఅధ్యక్షతన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూఎన్యూమరేటర్లు నవంబరు 6 నుంచి 27 వరకు ప్రతి ఇంటికి తిరిగి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రభుత్వం ఆదేశించిన పలు అంశాలపై సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు. నిర్వహించిన సర్వేను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఎన్యూమనేటర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు తాసిల్దార్ జాకీర్ ఆలీ ఎంపీ ఓ వెంకటయ్య ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు ఉపాధ్యాయులు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు

## తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్ట్

### - బంగారం, వెండి, నగదు, వాహనం స్వాధీనం - సీ.ఐ విష్ణువర్ధన్ రెడ్డి



**వెల్దండ. మేజర్ న్యూస్.** తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పట్టుకున్నట్లు వెల్దండ సీ.ఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఇటీవల పలు దొంగతనాలు అవుతుండడంతో. జిల్లా ఎస్పీ. డీఎస్పీ. ఆదేశాల మేరకు పోలీసులు వాహనాల తనిఖీ. ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా వెల్దండ సర్కిల్ పరిధిలోని వంగూరు మండలం శ్రీశైలం. దేవరకొండ చౌరస్తా సమీపంలో పోలీసులు. వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా. ఒక ఎర్టిగా కారులో ప్రయాణిస్తున్న కొందరు వ్యక్తులపై అనుమానం రావడంతో. వారిని అదుపులోకి తీసుకొని విచారించడంతో.వారు వంగూరు వంగూర్ మండలం , ఉప్పునూతల , కల్వకుర్తి మండలాల్లో  చోరీలు  చేసినట్లు వారు తెలిపినట్లు  సీఐ విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా వంగూరు మండలం రంగపూర్. ఉప్పుంతల మండలం జాప్తి సదగోడు , కల్వకుర్తి మండలం లింగసాని పల్లి గ్రామాలలో చోరీలకు పాల్పడిన వస్తువులను రికవారి చేసినట్లు సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఊడల మాణిక్యం పై గతంలో 15 కేసులు నమోదైనట్లు సిఐ తెలిపారు. పట్టుబడిన వారినుండి 9 తులాల బంగారం ఆభరణాలు . 1 కేజీ 20 తులాల వెండి  వస్తువులు. రూ. 50 వేల నగదు. 2 మొబైల్ ఫోన్లు తోపాటు వారు చోరికి పాల్పడిన వస్తువులు వారి వద్ద ఉన్న ఎర్టిగా వాహనం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు. వీరి నుండి దాదాపు రూ . 9 .35 లక్షలు విలువ గల వస్తువుల సామాగ్రి రీకవరి చేసినట్లు సీఐ వివరాలు వెల్లడించారు. దొంగలను పట్టుకున్న వెల్దండ ఎస్ఐ కురుమూర్తి. మహేందర్. మాధవ రెడ్డి. కానిస్టేబుల్ అంజి  నాయక్. ఆంజనేయులు. హరి. రాంబాబు. రవి.కిషోర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించడంతోపాటు రివార్డు అందజేయనున్నట్లు సిఐ తెలిపారు

## ఇటిక్యాల తహసీల్దార్ పై దాడి హేయమైన చర్య

### - దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ ,పివోఎ ,కేసు నమోదు చేయాలి - బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఇటిక్యాల మండల తహసీల్దార్ పై దాడికి పాల్పాడటం హేయమైన చర్య అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. శనివారం ఆయన ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నాయకులతో కలిసి మాట్లాడారు. ఒక మండల మేజిస్ట్రేట్ అయిన మండల తహసీల్దార్ పై దాడి చేయడంతో పాటు కార్యాలయంలో కొన్ని కిలక పత్రాలను విసిరి వేయడం  అనగరిక చర్య అని అన్నారు.దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ పీవోఎ. కేసులు నమోదు చేసి రిమాండ్ చేయాలన్నారు. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రజాపాలన కాదని నియంతృత్వ పాలన అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులపైనే దాడులు జరుగుతున్నయంటే ఇంకా సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.దాడికి పాల్పడిన వ్యక్తులు ఎంతటి వారైన వదిలి పెట్టకూడదని అన్నారు.దాడి చేసిన వారిని వదిలి పెడితే భవిష్యత్ లో ఇతర అధికారులపై కూడా దాడికి పాల్పాడే అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కేవలం ఎస్సీ, ఎస్టీ అధికారులపైనే దాడులు ఎక్కువ జరుగుతుండటం శోచనీయం అన్నారు.దాడి జరిగి 24 గంటలైన నేటికీ దాడి చేసిన వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులను ప్రశ్నించారు.తక్షణమే అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దాడి జరిగింది,లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు. ప్రభుత్వ అధికారులను బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉటుందని అన్నారు.ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు జీ. మణి కుమార్ ఇతతులు ఉన్నారు.

## హరి ఓం పరిశ్రమ వెదజల్లుతున్న కాలుష్యంపై శాంపిల్స్ సేకరించిన అధికారులు

### - పెద్దయ్యపల్లి గ్రామ  రైతుల ఫిర్యాదు మేరకు స్పందించిన అధికారులు

### - నివేదికను పై అధికారులకు పంపిస్తామని వెల్లడించిన అధికారులు



**బాలానగర్ మేజర్న్యూస్:** బాలనగర్ మండల పరిధిలోని పెద్దయపల్లి గ్రామ సమీపంలో గల హరి హెూమ్ ఐరన్ పరిశ్రమ వెదజల్లుతున్న కాలుష్యం వల్ల తమ పంట పొలాలు నాశనం అవుతున్నాయని రైతు రాజేందర్ రెడ్డి ఇతర రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాలుష్యపు నియంత్రణ బోర్డు అధికారులు స్పందించారు. శనివారం ఈ మేరకు సంబంధింత రైతు పొలంలో పరిశ్రమ వేదయలుతున్న కాలుష్యాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అలాగే ల్యాబ్ లో టెస్టింగ్ కోసం శాంపిల్స్ ను సేకరించడం జరిగిందని వెల్లడించారు. ఐరన్ పరిశ్రమ గత కొన్నేళ్లుగా వెదజల్లుతున్న  కాలుష్యం వల్ల అనేక రకాలుగా భూసారం తగ్గిపోవడమే కాకుండా పంటలు నష్టపోతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. కాలుష్య  నియంత్రణ బోర్డు అధికారులు  పొగడ్బందీ చర్యలు  తీసుకోవాలని కోరుతున్నారు. ఇదే విషయంపై స్థానిక మీడియా ప్రతినిధులు పలు ప్రశ్నలు సంధించారు. మీడియాకు సమాచారం ఇవ్వకపోవడానికి గల కారణాలేంటి అని ప్రశ్నించారు. వాస్తవానికి ఈ విషయం ప్రజలకు ప్రభుత్వానికి తెలియాల్సిన అవసరం ఉందని, మీడియా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తుందని జస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ అధికారులకు సూచించారు

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలని విద్యా కమీషన్‌ను కోరిన టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి




**ధరూర్ మేజర్ న్యూస్ :**  గద్వాల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విద్యా పబ్లిక్ హియరింగ్ కు విచ్చేసిన తెలంగాణ విద్యా కమీషన్ కమిటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళికి టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి వినతిపత్రంలో కోరడం జరిగింది...గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం చేయడమే కాకుండా పూర్తిగా ప్రైవేటు విద్యకు భరోసాగా నిలిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన ప్రభుత్వ పాఠశాలలో సరైన తరగతి గదులు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురౌతూన్నారని,శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను పునర్నిర్మాణం చేసి,నాణ్యమైన విద్య,నాణ్యత భోజనం అందజేయాలని,ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక పూర్వ విద్యా నర్సరీ, ఎల్.కేజి.మరియు యు,కేజి విద్యను అమలు చేయాలని,బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి,విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చేందుకు గాను,నడిగడ్డ ప్రాంతంలో విద్యా కేంద్రాల అభివృద్ధికై ప్రత్యేక నిధులు మంజూరు కై ప్రభుత్వం కృషి చేయాలని విద్యా కమీషన్ చైర్మన్ అకునూరి మురళి గారిని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి,యువ నాయకులు బంగీ నవీన్,జంబయ్య వినతిలో కోరాడు.

## సమగ్ర ఇంటింటి సర్వే కరపత్రాలను విడుదల చేసిన కిసాన్ సేల్ అధ్యక్షుడు




**అమ్రాబాద్ మేజర్ న్యూస్..** అమ్రాబాద్ గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ ,మరియు కుల – సమగ్ర ఇంటింటి సర్వే కరపత్రాలను గ్రామపంచాయతీ, మరియు వివిధ మండల రాజకీయ నాయకుల, ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినారాయణ గౌడ్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాల్ లింగం గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్,గోలి మల్లేష్,రవి గౌడ్, అబ్బు, మహేష్, బట్టి కృష్ణయ్య,ఆనంద్, రఘురామా చారి,కృష్ణయ్య గౌడ్,నరహరి, ఇక్రమ్, తిరుపతయ్య, కోటయ్య, బార్పటి లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి, వి ఓ ఏ లు,టెక్నికల్ అసిస్టెంట్ అంజి, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొనడం జరిగింది..

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు రెగ్యులేటర్ కమిషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మహబూబ్నగర్ ఆపరేషన్ సర్కిల్ ఎస్.ఈ.పీ.వీ రమేష్ శనివారం ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్ సర్కిల్ కార్యాలయంతో పాటు జడ్చర్ల డివిజన్, రాజాపూర్, దేవరకద్ర సబ్ డివిజన్ కార్యాలయాల్లో నిర్వహించనున్న కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు, రైతులు సిజీఆర్ఎఫ్, విద్యుత్ బంబుడస్ మన్ శాఖ,విద్యుత్ కనెక్షన్లు,విద్యుత్ పరికరాల వాడకం,విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదులు అందించి పరిష్కారం పొందవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన ఎక్సైజ్ అధికారికి రాచాల సన్మానం



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** నూతన వనపర్తి జిల్లా ఎక్సైజ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన బి. శ్రీనివాస్ ను బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ శనివారం సన్మానించారు. వనపర్తి ఎక్సైజ్ అధికారిగా పనిచేసిన ప్రభు వినయ్ అవినీతి అక్రమాలకు పాల్పడటంతో ఇటీవలే ప్రభుత్వం అతనిని సస్పెండ్ చేసి అయన స్థానంలో బి. శ్రీనివాస్ ను నియమించింది. ఈ సందర్భంగా జిల్లా అబ్కారీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, బాలరాజు యాదవ్, మధు గౌడ్, మహిందర్ నాయుడు, శివ గౌడ్, సాయిబాబ, మ్యాదరి రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారుల ఫోరం జిల్లా కార్యవర్గం ఎంపిక -జిల్లా అధ్యక్షులుగా బెక్కరి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంకటేష్.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వినియోగదారుల ఫోరం జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామగిరి హరిబాబు, జనరల్ సెక్రటరీ టి. శివకుమార్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల హక్కుల సంస్థ (హైదరాబాద్) కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ ఎంపికలో జిల్లా అధ్యక్షులుగా బెక్కరి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శివకుమార్, ఖలీల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణకుమారి, కె.నగేష్ జాయింట్ సెక్రెటరీలు బెక్కరి సత్యనారాయణ బాలరాజు లను అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించి నియామక పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు.

## 4వ రాష్ట్ర మహా సభలు విజయవంతం చేయండి - ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ మొగిలి శేఖర్

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నేడు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలంలోని ఎస్ ఎన్ కన్వెన్షన్లో, జరుగబోయే సమాచార హక్కు రక్షణ చట్టం 2005, 4వ రాష్ట్ర మహా సభకు, రాష్ట్ర కమిటీ సభ్యులు, అన్ని జిల్లాల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు మరియు ఆర్.టి.ఐ కార్య కర్తలు అందరు విచ్చేస్తున్నారని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మొగిలి శేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే మా ఆహ్వానంగా భావించి ప్రతి ఒక్కరు విచ్చేసి. ఈ మహా సభలను విజయం వంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## ఈ నెల 4 న అభినవ వీర మణికంఠ ఆలయంలో అయ్యప్ప మాలధారణ



**లింగాల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లింగాలలోని శ్రీ అభినవ వీర మణికంఠ (అయ్యప్ప) దేవాలయంలో ఈ నెల 4న అయ్యప్ప మాలధారణ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు జెసిబి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేరళలో వెలిసిన అయ్యప్ప స్వామిని 41 రోజులపాటు నియమ నిబంధనలను ఆచరిస్తూ కఠినమైన దీక్షలను స్వీకరించనున్నట్లు తెలిపారు. మాల ధారణ గావించేవారు సోమవారం తెల్లవారుజామున ఐదు గంటలకు లింగాలలోని అయ్యప్ప ఆలయానికి చేరుకోవాలని సూచించారు. పెంట్లవెల్లి రామచంద్రయ్య,జెసిబి శ్రీను గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి గురుస్వాములు సూచించిన మాల ధారణకు సంబంధించిన వస్తువులను వెంట తీసుకొని సకాలంలో హాజరు కావాలని కోరారు. వివరాలకు 9398 310417 కు గాని 9542708709 కు సంప్రదించాలని సూచించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేసిన కాంగ్రెస్ నాయకులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని జానంపేట గ్రామంలో సిఎం రిలీఫ్ పండుచెక్కు పంపిణీ చేసిన జానంపేట కాంగ్రెస్ నాయకులు. ఎయిర్వోస్ ప్రాబ్లంతో బాధపడుతున్న రఘునాథ చారి ఆపరేషన్ చేయించుకున్నందున సి ఎం రిలీఫ్ పండుకు అప్లయ్ చేసుకోవడంతో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ద్వారా 36000/- సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపించడం జరిగింది. చెక్కు లబ్ధిదారుని ఇంటికి చేరే విధంగా సహకరించిన శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి కి ఈ సందర్భంగా లబ్ధిదారుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.అట్టి చెక్కు ను జానంపేటగ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుడు రఘునాథ చారికి అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎం డి ఉమర్ , నాయకులు మేఘనాదంగౌడ్ , మాజీ సర్పంచ్ నాగన్న ,బాల్ రెడ్డి ,పెద్ద బాలయ్య ,చాపల నాగన్న ,హనుమంత రెడ్డి ,రాముడు , కాంగ్రెస్ యువ నాయకుడు అంజనేయులు మరియు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పింఛన్ పెంచరు, కొత్తవి మంజూరు చేయరూ : వితంతువుల ఆవేధన

**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లాలో భర్తలు కోల్పోయి ఒంటరి జీవితం సాగిస్తున్న మహిళలు పెద్ద దిక్కు కోల్పోయి నెలలు గడుస్తున్నా వితంతు పింఛన్ దరఖాస్తు లేకపోవడంతో సర్కారుపై దీనంగా ఎదురుచూస్తున్న ఒంటరి మహిళలు కొత్త పెన్షన్ల మంజూరు కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఉన్న లబ్ధిదారులకు పింఛన్లు ఆలస్యంగా అందజేస్తున్నారు. అధికారంలోకి వస్తే చేయూత (ఆసరా) పింఛన్లు పెంచి ఇస్తామని, కొత్తవి మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఎప్పుడు అమలువుతుందని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటై పదినెలలైనా ఆ ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు వాపోతున్నారు. దీనికి తోడు కొత్త పింఛన్ల మంజూరు కై తీసుకున్న దరఖాస్తులకు ఇంకా మోక్షం లభించడం లేదు. పెంచే పింఛన్ కోసం లబ్దిదారులు, కొత్త వాటి కోసం దరఖాస్తుదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న దరఖాస్తులు కొత్త పింఛన్ల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటుండడంతో జిల్లా వ్యాప్తంగా వాటి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నది. ప్రభుత్వం అధికారులు కొత్త పించాన్ పై అమలు పై ఆలోచించాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి గ్రామస్థులు ఆర్థిక సహాయం



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మల్ రెడ్డిపల్లి గ్రామంలో గత నెల రోజుల క్రితం కుల వృత్తి దారుడు కమ్మరి బీమప్ప మరణించడంతో కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయిన పరిస్థితిని చూసి చలించిన గ్రామస్తులు అట్టి కుటుంబానికి శనివారం రోజు భార్య కమ్మరి రేణుక కి గ్రామస్తుల తరఫున ఆ కుటుంబానికి ఆర్థికంగా 52,600 రూపాయలను సహాయం చేయడం జరిగింది. తమ వంతుగా సహాయం చేసిన దాతలకు గ్రామ పెద్దలకు కుటుంబ సభ్యులు పేరు పేరున ధన్యవాదములు తెలుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఎస్ మాణిక్యప్ప పెరుమాలు, ఎస్ హన్మంతు, శివకుమార్, సాయిలు, బాలరాజ్, ఏ శ్రీనివాస్ గురు వెంకటప్ప గ్రామ ప్రజలు బోయిని తిప్పన్న, మీదింటి కిష్టప్ప, దాసరి అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిసి సదస్సులో పాల్గొన్న ఎంబీసీ సంచార కులాల అధ్యక్షుడు జోగి రాజు



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** మండలం లోని లోకుర్తి గ్రామానికి చెందిన ఎంబిసి సంచార కులాల జిల్లా అధ్యక్షుడు జోగిరాజు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిసి సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న బిసి నాయకుడు మక్తల్ నియోజక వర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో భాగంగా బిసి కులాలకు చెందిన ప్రతినిధులు హాజరై మన కులాలకు చెందిన సమస్యలను సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ విషయాలలో గత 77 సంవత్సరాలుగా నిరాదరణకు గురయ్యారన్నారు.ఇట్టి విషయాలను బిసి కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు.సమగ్రంగా అన్ని విషయాలను తెలుసుకోవడానికే బిసి కమిషన్ మన ముందుకు వచ్చిందని,వారి ముందు మన సమస్యలను వివరించవలసిందిగా కోరడం జరిగింది.

## కొత్తపల్లి విద్యుత్ ఏఈగా పెద్దకోట్ల బాల్ రాజ్



**మద్దూరు మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండలానికి విద్యుత్ ఏఈ గా శనివారం పెద్ద కోట్ల బాల్ రాజుని, సంబంధిత ఉన్నతాధికారి, నియమించారు, బాలరాజ్ ఇంతకుముందు నారాయణ పేట డివిజన్ ఆఫీసులో సబ్ ఇంజనీర్ గా పని చేశారు గతంలో ఉన్న ఏఈ కిరణ్ రెడ్డి బదిలీపై వెళ్ళాక కొన్ని రోజులు మద్దూరు మండల ఏఈ నిరంజన్ దాస్ ని ఇన్చార్జిగా ఉంచారు, బాల్ రాజ్ మాట్లాడుతూ అవినీతికి తావివ్వకుండా, రైతులకు విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంటానన్నారు

## ఘనంగా ఆంజనేయ స్వామి జల్డి బిందె ఊరేగింపు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి లో దీపావళి సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా శనివారం గ్రామస్తులు భక్తులు జల్డి బిందె ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. జల్డి బిందెతో పవిత్ర జలాలు తీసుకువచ్చి స్వామి వారి కి అభిషేకం నిర్వహించి ఆకుల సేవ నిర్వహించారు.సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు.ఈ వేడుకల్లో మహిళలు హారతులతో పెద్దఎత్తున పాల్గొన్నారు.ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కులగణనపై ఉపాధ్యాయులకు శిక్షణ : ఎంపీడీవో ఇసాక్ హుసేన్



**చారకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కులగణనలో భాగంగా ఈనెల 6 నుంచి మూడు వారాల పాటు చేపట్టనున్న కులగణన సర్వేపై మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఎంపీడీవో ఇసాక్ హుసేన్ అధ్యక్షతన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుసేన్ మాట్లాడుతూ కలగణనలో ప్రభుత్వం ఆదేశించిన అంశాలపై సమగ్రంగా సర్వే చేపట్టాలని సూచించారు. కులగణన సర్వేపై ఉపాధ్యాయులు నిర్లక్షం వహించొద్దని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఏలాంటి తప్పులు లేకుండా పకడ్డందిగా సర్వే పూర్తి చేయాలని అన్నారు. గ్రామాల్లో కులగణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అదేవిదంగా ఉపాధ్యాయులకు కులగణన సర్వేపై సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునిత, ఎంపీవో వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిర్సనగండ్ల వాసికి ఎస్‌జీటీ ఉద్యోగం



**చారకొండ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటివల విడుదల చేసిన డీఎస్సీ ఉపాధ్యాయ పలితాల్లో మండలంలోని సిర్సనగండ్ల గ్రామానికి చెందిన అందుగుల రవిందర్.. 21వ ర్యాంకు సాధించి ఎస్‌జీటీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. శనివారం ప్రభుత్వం నుంచి అపాయింట్మెంట్ పత్రాన్ని అందుకున్నారు. ఎస్‌జీటీ ఉద్యోగం సాధించిన రవిందర్ ను తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

## కలిసికట్టుగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలి

### - సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సగర సంఘం సభ్యులు కలిసికట్టుగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు అన్నారు. శనివారం బిజినపల్లి మండలం సల్కర్ పేట గ్రామం, నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామం, బొందలపల్లి గ్రామం, అదేవిధంగా నాగర్ కర్నూల్ టౌన్ సగర సంగం కమిటీలను జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా తూడుకుర్తి గ్రామంలో జిల్లా అధ్యక్షుడు గట్టు శీను భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. కార్యక్రమంలో అల్లం రాముడు, మొల్ల తిరుపతయ్య, టౌన్ అధ్యక్షుడు బాలన్న, కొమ్ముల శీను, జానకి రాములు, చిలకపర్వతయ, సూరంపల్లి సుధాకర్, అతినారపు వెంకటేష్, సాయిలు,కొమ్ముల వెంకటయ్య,అతినారపు బంగారి, వావిలాల లక్ష్మణ్, స్వామి సాగర్ బాలు, తిరుపతయ్య, తదితర సగర బంధువులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన బోధన చేయాలి



**కోస్గి మేజర్‌న్యూస్:** ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన , విలువలతో కూడిన విద్యా బోధన చేయాల్సిన బాధ్యత పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుడీపై ఉంటుందని కోస్గి మండల విద్యాధికారి శంకర్ నాయక్ అన్నారు. పాఠశాల సందర్శనలలో భాగంగా శనివారం సర్జఖాన్‌పేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను మరియు పాఠ్యప్రణాళికను పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని అంశాలతో పాటు క్రీడలపై ఆసక్తి ని పెంచాలని ఉపాధ్యాయులను కోరారు.క్రీడలు శారీరక,మానసిక ధృఢత్వాన్ని పెంచడమే కాకుండా జ్ఞాపకశక్తిని సైతం పెంచుతుందని అన్నారు.ప్రతి పరీక్ష అనంతరం విద్యార్థి యొక్క శక్తిసామర్థ్యాలను పరిశీలించాలని అన్నారు. అనంతరం మండల విద్యాధికారిగా నియమితులైన శంకర్ నాయక్ ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ రాజేంద్ర బాబు, కొత్తపల్లి మండల విద్యాధికారి ఆంజనేయులు ప్రధానోపాధ్యాయు కృష్ణ గౌడ్, ఉపాధ్యాయులుఉమామహేశ్వర రెడ్డి,సాయప్ప,కృష్ణమూర్తి,వినోజ్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుల గణనలో విధిగా పాల్గొనాలి - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త కుల గణన లో విధిగా పాల్గొనాలని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తప్పకుండా పాల్గొనాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. శనివారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన కుల గణన సర్వేపై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు సర్వేలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రానికే రోల్డ్ మోడల్ గా నిలవాలని ఆ విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే చేపట్టే అధికారుల తో మమేకమై సర్వే చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. సర్వే చేపట్టే అధికారులతో గ్రామాల్లోని కార్యకర్తలు నాయకులు మమేకమవ్వాలని ప్రతి ఒక్కరి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసే విధంగా జాగ్రత్తపడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను లోతుగా అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ కుల గణన చేపట్టాలని చేసిన ఆదేశాల మేరకే పోయిన నెల 30వ తేదీన గాంధీభవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో , కుల గణనపై సానుకూల సమగ్ర చర్చ జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు గతంలో కేవలం బీహార్ లోనే ఈ కుల గణన కార్యక్రమం జరిగిందని తదనంతరం నేడు తెలంగాణ రాష్ట్రంలోనే కుల గణన కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు ప్రతి కార్యకర్త విధిగా సర్వేలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## హత్య గురైన వీరపాగ రాములు మాదిగ కుటుంబానికి ప్రగాఢ సంతాపం

### - కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** చిట్టి డబ్బులు ఇవ్వమని కోరితే గొంతు నులిమి హత్యకు గురైన వీరపాగ రాములు కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ వనపర్తి జిల్లా కన్వీనర్ గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు గత కొన్ని నెలల నుంచి ఆర్ఎంపి శ్రీనివాస్ రెడ్డితో నాలుగు చిట్టీలు కడుతూ వారిద్దరి మధ్యల డబ్బులు ఇవ్వమని కోరితే దీనితో గొడవ జరిగింది పోలీసు విచారణలో తెలపడం జరిగింది గత నెల 28న రాములు ఇంటి నుంచి వెళ్లిపోయిన తిరిగిరాని లోకానికి వెళ్లడంతో వారి కుటుంబం లో విషాదఛాయలు అలుముకున్నాయి ఇది ఒకరు చేసిన హత్య కాదని వారి వెనుక ఇంకా కొందరు ఉన్నారని అనుమానంతో వారి కుటుంబ సభ్యులు తెలపడం జరిగింది వనపర్తి టౌన్ లో ఉంటూ తన రోజువారి పని మేస్త్రి పని చేసుకుంటూ జీవనోపాధి చేసుకుంటున్నా వాళ్ళ కుటుంబానికి ఆసరా ఉండే రాములుకు అవగాహన లేక చిట్టీల పేరుతో ప్రాణాలు పోగొట్టుకున్న రాములు మరణానికి కారణమైన వారు గత నెల 28న రాములు కూల్డ్రింకు తాగుదాం అని పిలిచి గొంతు నులిమి చంపేశానని ఒప్పుకున్నట్టు సిఐ తెలిపారు కానీ ఏది ఏమైనా వారి కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పిస్తూ ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు జిల్లా యంత్రాంగం పరామర్శించడం జరగలేదు కారణమైన హంతకులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (–%వీ‌శ్రా%) వనపర్తి జిల్లా కమిటీ పక్షాన ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేసారు వారి కుటుంబానికి నష్ట పరిహారం ప్రభుత్వం పరంగా స్థానిక ఎమ్మెల్యే మెగారెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గట్టు స్వామి మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ వనపర్తి జిల్లా కో కన్వీనర్ సత్యం మాదిగ మాజీ సర్పంచ్ జంగమయ్యపల్లి విరపాగ కరుణాకర్ మాదిగ కొమ్ము పవన్ మాదిగ మహేష్ మాదిగ చెన్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న దామర్ గిద్ద మండల నాయకుడు



**దామర్ గిద్ద మేజర్ న్యూస్ :** హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం లో దామర్ గిద్ద మండలం లోని కందెన్ పల్లి గ్రామానికి చెందిన తేదేపా నాయకుడు రాములు యాదవ్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని పొలిటి బ్యూరో సభ్యులు షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే భక్కని నరసింహులు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి గారి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న హైదరాబాదులో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు స్థాపించారు తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్థాపించినప్పటి నుండి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నగారు స్థాపించిన పార్టీ ఈనాటికి తెలంగాణలో నాయకులు వారి స్వార్థం కోసం పార్టీ మారినప్పటికీ, కార్యకర్తలు మాత్రం తెలుగుదేశం పార్టీని పట్టుకొని ఈరోజుకు చాలామంది తెలుగుదేశం కార్యకర్తలు తెలంగాణలో ఉన్నారు. ఈ సభ్యత్వం ద్వారా రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం అని,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా మని ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారు కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసినారు ఈ యొక్క సంక్షేమ నిధి ద్వారా ఎంతో మంది కార్యకర్తలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అదేవిధంగా సభ్యత్వం కోసం వంద రూపాయలు పెట్టి సభ్యత్వం తీసుకుంటే రెండు సంవత్సరాల వరకు కార్యకర్తకు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే రెండు లక్షలు ఉన్న ప్రమాద బీమా ఇప్పుడు ఐదు లక్షలకు పెంచడం జరిగింది అదేవిధంగా అదేవిధంగా కార్యకర్త మరణిస్తే 10,000/- రూపాయలు అంత్యక్రియలు ఖర్చు కోసం ఇవ్వడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు తెలియజేశారు తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి తెలుగుదేశం పార్టీలో చేరాలని తెలుగుదేశం పార్టీపై అభిమానం ఉన్న నాయకులు కార్యకర్తలు యువత మహిళలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని రాములు యాదవ్ టిడిపి పార్లమెంటు నాయకుడు తెలియజేశారు

## విద్యార్థులకు శుద్ధ జల కేంద్రం ప్రారంభం : టి. జగదీశ్వర్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన టి.జగదీశ్వర్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన శుద్ధ జల కేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల జి.హెచ్.ఎం. ఎన్. రామకృష్ణ అభ్యర్థన మేరకు నర్వ గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ టీ. జగదీశ్వర్ రెడ్డి సుమారు లక్ష రూపాయలు వెచ్చించి గంటకు 500 లీటర్ల నీటిని శుద్ధి చేసే వాటర్ ప్యూరిఫైయర్ ను విరాళంగా అందించారు.ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని సదుద్దేశంతో వాటర్ ప్యూరిఫైయర్ ను విరాళంగా అందించటం జరిగిందని జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.ఇకముందు కూడా విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పెద్ద మనసుతో విరాళం అందించిన జగదీశ్వర్ రెడ్డిని ఎం.పి.డి. ఓ అభినందించారు. విద్యార్థుల అందరూ క్రమశిక్షణతో చదువుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం జగదీశ్వర్ రెడ్డిని పూలమాల శాలువా మెమెంటోతో ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో జి.హెచ్.ఎం. ఎన్.రామకృష్ణ. ఉపాధ్యాయులు మధుసూదన్. మన్యం. రఘు. రాజు. ప్రకాష్. శ్రీశైలం. మల్లేష్ మురళీ ప్రసాద్.సురేష్. విజయ్ కుమార్. స్వరూప. స్నేహ. పూర్వ విద్యార్థులు ఆర్. అయ్యన్న,చంద్రవదన్, జైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, విజయసింహారెడ్డి, సమరసింహారెడ్డి, శ్రీకాంత్, ఆంజనేయులు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 68వ %హా+ఖీ% ఖో-ఖో చాంపియన్ షిప్




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** కొయిలకొండ జెడ్పీ ఉన్నత లో 1-11-2024 శుక్రవారం నాడు జరిగిన 14 సంవత్సరాల విభాగంలో అన్ నాగర్ కర్నూలు జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలిపి, జిల్లా జట్టులో మంచి ప్రదర్శన కనబరిచి నిజామాబాద్ జిల్లా కామారెడ్డిలో జరిగే రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లి విద్యార్థి సంద విజయలక్ష్మి ఎంపికైన విజయలక్ష్మి ని పాఠశాల జి హెచ్ ఎం సి శ్రీనివాస్ రెడ్డి(%వీజూ% తెల్కపల్లి), ఉపాధ్యాయులు మురలీమోహన చార్యులు, కరుణశ్రీ, అలేటి శ్రీనివాస్, చాంద్ పాషా, మల్లేష్ గౌడ్, వావిల భాస్కర్, రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎత్తపు భాస్కర్ విజయలక్ష్మి ని అభినందించారు.

## ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మాక్ అసెంబ్లీ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్ట్స్ విద్యార్థులు మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, శాసన సభ స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులుగా పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ మాట్లాడుతూ విద్యార్థులకి అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి అనేక కార్యమాలు కళాశాలలో నిర్వహిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.

## పియు ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ సీతక్క ను శనివారం ఆమె ఛాంబర్ లో కలిసిన పీ యూ ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డిలు మంత్రి తో పెండింగ్ లో ఉన్న 2022 లో మంజూరు అయిన ఎస్టి మెన్స్ హాస్టల్,ఎస్టి ఉమెన్స్ హాస్టల్ ల నిర్మాణం కోసం అవసరమగు నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి, త్వరలో నిధులు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని వీసీ తెలిపారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

**మక్తల్ మేజర్ న్యూస్** విద్యుత్తు సమస్యల పరిష్కారం కొరకు వినియోదారుల అవగాహన సదస్సును మక్తల్ విద్యుత్ వినియోగదారులందరికీ నేడు ఉదయం 10:30 గంటలకు విద్యుత్ ఉప డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ప్రాంగణంలో వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని.ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల బిల్లింగ్ సమస్యలు, సరఫరాలో అంతరాయాలు, ట్రాన్స్ఫార్మర్ ల,నియంత్రికల ఏర్పాట్లు, స్తంభాల ఏర్పాటు వంటి విషయంలో పరిష్కారం కొరకు ఏదైనా సమస్య ఉన్నచో తెలియజేయగలరని ఈ అవకాశాన్ని మక్తల్, మాగనూర్, కృష్ణా, ఉట్కూర్, నర్వ విద్యుత్ గృహ, వ్యాపార, పరిశ్రమల, వ్యవసాయ వినియోగదారులు వినియోగించుకోగలరని నారాయణపేట టి.జి.యస్. పి.డి.సి.యల్ డివిజినల్ ఇంజనీర్ బి.లక్ష్మినరసింహారావు , సంజీవరెడ్డి, యస్.ఈ ఒపీ అన్నారు.

## మృతి చెందిన వ్యక్తి



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఈడిగ రామాంజనేయులు గౌడ్ అనే వ్యక్తి గ్రైండర్ దగ్గర పని చేస్తున్నారా సడన్‌గా అక్కడే కింద పడిపోవడం జరిగిందని అలంపూర్ ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు. అలంపూర్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వంటశాలలో గ్రైండర్ దగ్గర పనిచేసేటప్పుడు గట్టిగా అరచి సడన్గా తప్పి పడిపోవడంతో వెంటనే అతన్ని అలంపూర్ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు సిబ్బంది తరలించారు అక్కడ పరీక్షించిన డాక్టర్లు మృతి చెందడం జరిగిందని తెలిపారు భార్య రాధమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## ఆకట్టుకున్న సత్య హరిచంద్ర నాటకం ప్రదర్శన





**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ గాజేశ్వర కళా నాట్యమండలి అద్యక్షులు బంగారు వెంకటయ్య నేతృత్వంలో శనివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్లో నిర్వహించిన సత్య హరిచంద్ర నాటకం శ్రోతలను ఆకట్టుకుంది. సత్య హరిశ్చంద్ర తో పాటు వివిధ నాటకముల నుండి అంకములతో పౌరాణిక నాటక ప్రదర్శనకు ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి కవులు కళాకారులు కళా పోషకులు కలాభిమానులు పాల్గొన్నారు. జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు వి.మనోహర్ రెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించి న కార్యక్రమానికి ముఖ్య ఎమ్మెల్సీ, వాగ్గేయకారుడు, విశిష్ట అతిథిగా సంగీత నాటక అకాడమీ చైర్మన్ బాద్మి శివకుమార్ పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం కళలను ఆదరించి, పోషించి కళాకారులను ప్రోత్సహించాలని, సాంస్కృతిక సంపద అయిన పౌరాణిక నాటకమును భావితరాలకు అంద జేయాలన్నారు.కళాకారుడు రాములు వ్యాఖ్యాతగా వ్యవహా రించారు. అనంతరం కళాకారులను, కళా సంస్థల ప్రతినిధులను సన్మానించారు.

## సౌత్ జోన్ ఆర్చరీ ఖోఖో పోటీలకు క్రీడాకారుల ఎంపికలు

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ హాకీ పురుషుల ఆర్చరీ స్త్రీ, పురుషుల మరియు ఖో ఖో స్త్రీ పురుషుల విభాగంలో ఎంపికలు నిర్వహిస్తామని పాలమూరు విశ్వవిద్యాలయ పిడి డాక్టర్ వై శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటన తెలిపారు. ఎంపికైన క్రీడాజట్లు సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కు సంబంధించి హాకీ పురుషుల విభాగంలో ఈనెల 6న ఆర్చరీ స్త్రీ, పురుషుల విభాగంలో 7న ఖోఖో స్త్రీ పురుషుల భాగంలో 8న ఎంపికలు ఉంటాయని తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారుల వయస్సు 17 నుంచి 25 సంవత్సరాలు మధ్యలో ఉండి ప్రస్తుతం చదువుతున్న పాఠశాల,కళాశాల బోనఫైడ్ మరియు పదవ తరగతి క్లాస్ మేముతో హాజరు కావాలని తెలిపారు. క్రీడల్లో ఎంపికైన జట్లు డా తమిళనాడు డాక్టర్ అంబేద్కర్ ,యూనివర్సిటీ, ఆర్చరీ కిట్ యూనివర్సిటీ భువనేశ్వర్, ఖోఖో సెంట్రల్ యూనివర్సిటీ తమిళనాడు మరియు కాలికట్లో నిర్వహించే సౌత్ జోన్ టోర్నమెంట్లో పాల్గొంటారని డా వై. శ్రీనివాసులు తెలిపారు.

## చేనేత పథకాలపై సాగిన అవగాహన సదస్సు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో శనివారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు/కార్యదర్శులకు వివిధ చేనేత పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో సంఘాలు, రుణాల స్థితిగతులపై చర్చించారు. చేనేత సంఘాలపై ఉన్న ఋణాలను మాఫీ చేస్తే , ఆయా సంఘాలు మళ్ళీ బలోపేతం అవుతాయా ? లేదా అనే చర్చ జరిగింది. సంబంధించిన మార్గదర్శకాలు త్వరలోనే సూచిస్తామని సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ అదనపు సంచాలకులు వెంకటేశం తెలిపారు. నారాయణపేట, గద్వాల చేనేత జౌళి శాఖ ఏడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్య్రమ%శీ%లో జాయింట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ, మహబూబ్ నగర్ ఏడి బాబు, గద్వాల ఏడి గోవిందయ్య, ఏ డి ఓ లు, టెస్కో నుంచి రతన్ కుమార్, హిమాజ కుమార్, చారి పాల్గొన్నారు.

## సామాజిక సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

### - మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్



**మదనాపురం మేజర్‌న్యూస్:** సామాజిక సర్వేను సద్వినియోగం చేసుకోవాలి మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక సర్వేను ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని ఇంటికి వచ్చిన అధికారికి పూర్తి వివరాలు తప్పులు లేకుండా అందించాలని మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ కోరారు శనివారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్ని సామాజిక వర్గాల ప్రజల వివలాలను పొందుపరిచి ఆయా వర్గాల వారికి మేలు జరిగేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రేవంత్ సర్కార్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో సర్వేకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు వచ్చిన అధికారికి నిక్కచ్చిగా వివరాలు ఇవ్వాలని కోరారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమంలో ముందుందని పేర్కొన్నారు త్వరలోనే ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా వెయ్యనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ నాయకులు రామకృష్ణ శేఖర్ రెడ్డి మహేష్ కోటేష్ సాయబు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ

- **ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం.**
- **మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.**

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు నవంబర్-30 వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలిపిన కొండాపూర్ గురుకుల విద్యార్థులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాల కొండాపూర్ నందు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, డైట్ చార్జెస్ మరియు కాస్మెటిక్ చార్జెస్ పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల పాఠశాలల ప్రాంతీయ కార్యనిర్వహణ అధికారి పీఎస్ కళ్యాణి పాఠశాల ప్రిన్సిపల్ యం. రాజారాం, వైస్ ప్రిన్సిపల్ సాంబ్యా నాయక్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా రేవంత్ రెడ్డి సర్కార్

## - వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతన్నలకు అండగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి తెలిపారు.. గతంలో అన్నదాతలను నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్ నేడు వారి పట్ల మొసలి కన్నీరు కారుస్తుందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్నదాతలకు అధైర్యం వద్దు అని ప్రతి వడ్ల గింజ కొంటాం అన్నారు. సన్న రకాలకు క్వింటాలకు రూ 500 అదనంగా చెల్లిస్తుందని వనపర్తి జిల్లాలో 241 కొనుగోలు వరి కేంద్రాల ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు శనివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డీ అన్నదాతల ను ఉద్దేశించి ప్రసంగించారు రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజను కొంటామని, సన్నాలు పండించిన ప్రతి రైతుకు 500 రూపాయలను అదనంగా చెల్లిస్తామని అన్నదాతలు ఎవరు అధైర్య పడకూడదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా, సహకార సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం 241 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అందులో మహిళా సంఘాల ద్వారా 151సహకార సంఘాల ద్వారా117, మెప్మా ద్వారా 2 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు ఏర్పాటు చేయాలని.., గన్ని బ్యాగులు, ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కొనుగోల్లు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని డబ్బులు చెల్లింపుల్లోనూ ఎటువంటి జాతీయం లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ ఉండాలని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మెప్మా అధికారులు, సహకార సంఘాల సిబ్బంది మహిళా సంఘాల అధికారులు అన్నదాతలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే పోలీసులచేత కొట్టిస్తున్నారు : బీఆర్ఎస్ నాయకులు వర్ద భాస్కర్



**పాలమూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెచ్చిస్తే పోలీసుల చేత కొట్టిస్తున్నారని టిఆర్ఎస్ నాయకులు వర్ద భాస్కర్ మూడ మాజీ డైరెక్టర్ కుమార్ యాదవ్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయం లో ఇలాంటి కేసు లు ఎప్పుడు పెట్ట లేదని కాంగ్రెస్ పాలనను అడుగుతున్న ప్రతి ఒక్కరిని పిలిచి మాట్లాడుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో స్వేచ్ఛ ఉంటుంది,నిర్బంధం తప్పుడు కేసులు ఉండవన్న ఏమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మా పై పెట్టిన తప్పుడు కేసు లపైన స్పందించాలన్నారు. బాధ్యతాయుతమైన పదవి లో ఉన్న లక్ష్మణ్ యాదవ్ మీ మాటలని వెన్నక్కి తీసుకోవాలని,క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్ లు గణేష్, రాము, సీనియర్ నాయకులు సతీష్, అహ్మదుద్దిన్, సత్యం యాదవ్, సుధాకర్, ఇమ్రాన్, అభిషేక్, ఇబ్రహీం, యాదయ్య పాల్గొన్నారు.

## అచ్చంపేట విజయ డైరీ పాల శీతలీకరణ కేంద్రం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన దొడ్ల నర్సయ్య యాదవ్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట విజయ డైరీ పాల శీతలీకరణ కేంద్రం చైర్మన్ అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు శ్రీ దొడ్ల నరసయ్య యాదవ్ శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీస్ చైర్మన్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.అచ్చంపేట పాల శీతలీకరణ విజయ డైరీ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కి చైర్మన్ గా ఎంపికైన దొడ్ల నరసయ్య యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్త కు కూడా పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని .పార్టీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరంతరం కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి అచ్చంపేట నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించారని కాబట్టి ప్రతి కార్యకర్తకు వారి యొక్క ఆర్థిక అభివృద్ధి తోడ్పాటు అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు. రైతులు ప్రజలందరూ కూడా అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి విజయ డైరీ కేంద్రం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమవంతుగా భాగస్వాములు అవ్వాలని, పాడి రైతులందరూ కూడా ఈ యొక్క శీతలీకరణ కేంద్రం ద్వారా పాల యొక్క దిగుబడిని పెంచుకోవడానికి ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు అన్ని మండల పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ నాయకులు వివిధ విభాగాల చైర్మన్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిలో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మండల పరిధిలోని గొందిమల్ల గ్రామ సమీపంలోని కృష్ణా నదిలో చేప పిల్లలను ఎమ్మెల్యే విజయుడు, అధికారులు ,వదిలారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణానదిలో చేప పిల్లలను వదలడం ద్వారా మత్స్య కారులు జోనోపాధి కలుగుతుందన్నారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. నదిలో చేపట్టిలను వదలడం ద్వారా మత్స్యకారులు వారి కుటుంబాలు చేప పిల్లలపై ఆధారపడి కుటుంబ పోషణ ప్రభుత్వం వారికి కల్పిస్తుందని అన్నారు . మశకారులు కూడా సద్వినియోగం చేసుకోని నదిలో వదిలిన చేప పిల్లలను కాపాడుకుంటూ రావాలని వాటి ద్వారా జీవనోపాధి పొందాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ్మ, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారిణి షకీలా భాను, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, గంగాధర్, మధుసూదన్ రెడ్డి, రుక్కు, తిప్పారెడ్డి, సర్దార్, శీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు పెడితే అండగా ఉంటాం

## - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్** కాంగ్రెస్ ప్రభుత్వము మాజీ మంత్రులపైన, బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పైన అక్రమంగా కేసులు పెడితే కార్యకర్తలు వారిని కాపాడుకుని అండగా ఉంటామని మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పినరసింహ గౌడ్ అన్నారు.పోలీసులు అక్రమంగా కేసులు పెట్టిన విషయాన్ని తెలుసుకొని శనివారం మహబూబ్ నగర్ పట్టణంలోని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో వారిని కలిసి వారికి మేము ఎల్లవేళలా కార్యకర్తలము అండగా ఉంటామని ఎట్టి పరిస్థితుల్లో భయపడద్దని తెలియజేసినట్లు ఆయన తెలిపారు

## రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి : జిల్లా కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రైస్ మిల్లర్లు వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్ల యాజమాన్యం, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లర్లు వరి ధాన్యం కొనుగోలు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలన్నారు. మిల్లర్లు 10 శాతం గ్యారెంటీ ఇస్తూ సోమవారం నాటికి అగ్రిమెంట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి సుదర్శన్, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి కార్యదర్శి భరత్, నారాయణ జగదీష్, హరీష్,కృష్ణ, రఘు, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణి కార్యక్రమం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అవుసులోనిపల్లి, లక్ష్మీపూర్, లోకుర్తి, పిడం పల్లి, మల్ రెడ్డి పల్లి దామరగిద్ద గ్రామాల్లో తేదీ 4.11.2024 ఉదయం 11గంటల నుంచి 80-100%ఎఎ% సైజు గల చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పై గ్రామ చెరువుల యందు జరుగును. ఇట్టి కార్యక్రమం ప్రజాప్రతినిధులు వీరితో పాటు మండలంలో గల వివిధ గ్రామ మత్స్యకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా జిల్లా మత్స్యశాఖ అధికారి తెలిపారు

## కన్నుల పండుగగా స్వామివారి కళ్యాణ మహోత్సవం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ కురుమూర్తి స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం..రమణీయంగా జరిగింది. స్వామి వారి ప్రధానాలయంలోకి వేద పండితులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉంచి శాస్రోకతముగా వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండుగ జరిపించారు. వేద పండితులు స్వామివారి కల్యాణంలో అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలపై తలంబ్రాలు పోశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ వైభవంగా కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవం గా జరిగింది. స్వామి వారిని కళ్యాణం తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. భక్తుల గోవింద నామ స్మరణతో కాంచన గుహ పులకరించింది. ఈ కళ్యాణ మహోత్సవంలో చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు ఉంద్యాల, శేఖర్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757